

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

ఆదివారం 21 జనవరి 2024

# ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం పరిశీలన

**ఓటరు జాబితాలో డబల్ ఓట్లను ఓటరు జాబితా లో పేర్లు తొలగించాలి.**

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; మెదక్ పట్టణం లోని జిల్లా అటవీ శాఖ కార్యలయం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 136,138, కుల్చారం మండలం, అప్పజిపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 55 లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ను శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో బి.ఎల్.ఓ. ల వద్ద ఓటరు జాబితా, అవసరం మేర ఫారం-6,7,8 అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య ఎంత, కొత్తగా ఓటరు నమోదుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, పేరు మార్పు చేర్పుల పై మార్పులు కోరుతూ ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారా అనే వివరాలు బి.ఎల్. ఓ లను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం గురించి గ్రామాలలో చాటింపు వేసి ప్రచారం చేయాలన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు.

వివరాలు 3లో

# గీతం యూనివర్సిటీని సందర్శించిన

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎస్పీ రూపేష్

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం( 7) సెగ్మెంట్లకు అవసరమైన స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాళ్లను శనివారం పటాన్చెరు మండలం రుద్రారం వద్ద గల గీతం యూనివర్సిటీలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, డిఎస్పీ, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ ,అందోల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు, పటాన్చెరు తాసిల్దార్, ఆర్ అండ్ బి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమానికి పెద్దపీట

సొంత నిధులచే 33 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : నియోజకవర్గం పరిధిలోని మహిళల ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు వడ్డెర సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సొంత నిధులతో కొనుగోలు చేసిన 33 కుట్టుమిషన్లను మహిళలకు పంపిణీ చేశారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి సొంత నిధులతో కొనుగోలు చేసిన 3 ఆటోలను యువకులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించిన జరిగిందని తెలిపారు. ప్రజల ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నామని తెలిపారు. మహిళా సంక్షేమానికి హామీలు గుప్పించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ వాటి అమలుకు సత్వరమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్ శ్రీశైలం, బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు మల్లా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీపాల్, చెన్న రెడ్డి, వడ్డెర సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## వివాహేతర సంబంధంతోనే మల్లేష్ బలి

- 22 గంటల్లో కేసును చేదించిన సంగారెడ్డి డిఎస్పి రమేష్
- ప్రియుడుతో కలిసి భర్తను కడతేర్చిక కసాయి భార్య
- ఐదుగురిపై కేసు నమోదు...రిమాండ్‌కు తరలింపు...
- వివరాలు వెల్లడించిన సంగారెడ్డి డీఎస్‌పీ రమేష్...



వివరాలు 4లో

## జిల్లా స్థాయి వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన ఫలితాలు విడుదల

### జిల్లా కలక్టర్ రాజర్షి షా.



వివరాలు 5లో

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు కావాలి

- ప్రజలు ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.
- ప్రత్యేక శిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

వివరాలు 8లో

# శ్రద్ధ ఆసక్తితో కృషి చేసినప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మనం శ్రద్ధ ఆసక్తితో కృషి చేసినప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం ఏ.సి.గాడ్స్‌లోని హోలి మేరి ఉన్నత పాఠశాల,సికింద్రాబాద్‌లోని కీస్ ఉన్నత పాఠశాలలో సైన్స్ లేక్కల ఉపాధ్యాయులకోసం ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి పాల్గొని ప్రసంగిస్తూ సమస్య ఏక్కడ ఉంటే అక్కడ పరిష్కారం ఉంటుందని,దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమంను ఏర్పాటు చేయడమైనదన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు100శాతం ఫలితాలు సాధిస్తామనే నమ్మకంతో ఉంటే మంచి ఫలితాలు సాధించవచ్చని,



విద్యార్థి 10 తరగతి పాస అయితేనే మంచి జీవితాన్ని పొందుతాడన్నారు. ఫెయిల్ అయితే అతనిపై అతనికి నమ్మకం పోతుందని,ప్రతి విద్యార్థికి కనీస జ్ఞానం ఉండేట్లు చూడాలని, మీరు తమ క్లాసులో ఏవరు ఫెయిల్ కాకూడదనే భావించి,కష్టపడితే ఫలితం ఉంటుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకంటే మీకు ఏక్కువ అర్హతలు ఉన్నాయని,ఏంత వెనుకబడిన విద్యార్థి అయినా అతినపై దృష్టి పెడితే తప్పక పాస్ అవుతాడని, లెక్కలు,సైన్స్‌ల్లో పాస్ శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు శ్రద్ధగా వచ్చే 60 రోజుల్లో విద్యార్థిని పరీక్షకు సిద్ధం చేయాలని, వారికి పరీక్షల ఫోగియోను పోగొట్టాలని,వెనుకబడిన ప్రతి విద్యార్థిపై దృష్టిని సారించి వారికి తేలికైన చాప్టర్లలో శిక్షణ ఇస్తే ఫలితం ఉంటుందన్నారు. రిసోర్స్ పర్సన్స్ చెప్పె మెళకువలు పిల్లలకు బోధిస్తే, పాస్ కావడానికి ఏక్కువ ఆస్కారం ఉంటుందని, విద్యార్థులకు ప్రత్యేక తరగతులు,అదనపు తరగతులు నిర్వహించాలని వారికి ఏక్కువగా స్లిప్ టెస్ట్‌లు,మాక్ టెస్ట్‌లు నిర్వహించి,వాటిని రివిజన్ చేసినట్లయితే పిల్లలకు పరీక్షల భయం పోయి మంచిగా రాస్తారని ఆయన చెప్పారు. వచ్చే 60 రోజులకు ప్రణాళికలు తయారు చేసుకుని దానికి తగిన విధంగా నడుచుకోవాలని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ఒకటిగా ఏర్పడి పనిచేస్తే ఫలితం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, డిప్యూటీ ఈ.వో.లు ,జిల్లాలోని లెక్కలు,సైన్స్ టీచర్లు పాల్గొన్నారు.

# శ్రీరామ మందిరం అక్షింతలు పంపిణీ

కెపిహెచ్‌బి,మేజర్‌న్యూస్ : ప్రతినిధి: అయోధ్య శ్రీరామ మందిర భవ్య ట్రస్ట్ నుండి వచ్చిన అక్షింతలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అందజేశారు.జనవరి 22 న అయోధ్య లో రామ మందిర ప్రాణ ప్రతిష్ట జరగనున్న నేపథ్యంలో దేశం లోని హిందూ దేవాలయాలను పరిశుభ్రం చేయాలని భారత ప్రధాని నరేంద్ర మోది పిలువు మేరకు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం కె పి హెచ్ బీ కాలనీ, ఆల్విన్ కాలినీ ఆంజనేయ స్వామి దేవాలయం లో పరిశుభ్ర లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బి.జె.పి అద్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాద్యక్షులు రామరాజు, చెన్నమనేని స్రవంతి, డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, కేశవ, రమేశ్, కుమార్ యాదవ్, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలో సత్తా చాటిన వివేకానంద హైస్కూల్ విద్యార్థినులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గజ్వేల్‌లో ఈనెల 10వ తేదిన జరిగిన తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్టు కబడ్డీ టోర్నమెంట్ చాంపియన్‌షిప్ పోటీల్లో హైదరాబాద్ డిస్ట్రిక్టు జూనియర్ గర్ల్స్ కబడ్డీ టీమ్ తరఫున మెహిదీపట్నం గుడిమల్కాపూర్‌లోని ఉషోదయకాలనీలోగల ప్రముఖ విద్యా సంస్థ వివేకానంద హైస్కూల్ విద్యార్థినులు కబడ్డీ ఆటలో తమ సత్తాను చాటిచెప్పి అవార్డులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కమలేష్ కుమారి,కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డి,ప్రిన్సిపాల్ రాయిస్ ఫాతీమాలు ప్రత్యేకంగా కబడ్డీ ఆటలో మెడల్స్‌ను సాధించిన విద్యార్థినులు పి. కుసుమ,అక్షిత,పద్మ ప్రియ,జి. జాహ్నవీ,పాఠశాల పి.ఈ.టి.,డ్యాన్సర్ నవీన్,లను ప్రత్యేకంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు.

# వంశీ దంపతులకు సత్కారం



వంశీ దంపతులకు కామరాజుగడ్డ బాబూరావు/సీతారావమ్మ గిరిజ పురస్కారాన్ని ప్రదానం చేశారు.ఈ కార్య క్రమం రవీంద్ర భారతి లో జరిగింది.కామరాజు గడ్డ వాసవదత్త రమణ రచన పాశం కథల సంపుటి ఆవిష్కరణ జరిగింది.పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ జస్టిస్ ఏ.రామ లింగేశ్వర రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. **ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

## పాతబస్తీలో ఘనంగా సాగిన శ్రీరామ శోభాయాత్ర



చార్మినార్ మేజర్ న్యూస్,: హైదరాబాద్ పాతబస్తీలో శ్రీరామ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు అలియాబాద్ లోని శివాజీ నగర్, రాజన్న బౌలి లో ఉన్న నాగ శివపార్వతీ దేవాలయంలో శివాజీ నగర్ నుండి లాల్ దర్వాజా ఎక్స్ రోడ్డు, ఛత్రినాక మీదుగా ఈ యాత్ర కొనసాగింది. ఈ యాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ నెల 29న ఎస్‌యమ్‌సి ఎలక్షన్



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 20)ః మణికొండ మున్సిపల్‌లోని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి ఎలక్షణ్ ఈ నెల 29 ఉన్నందున మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి శనివారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఎమ్ సి ఎలక్షన్ ఈ నెల 29వ తేదిన ఉన్నందన ప్రతి ఒక్కరు తప్పకుండా హజరై ఎస్ ఎమ్‌సిని ఎన్నుకొవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వసంత చౌహన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 20) ःచేవెళ్ల మండలంలోని కందవాడ గ్రామంలో శనివారం వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వైఆర్‌జికేర్ జోనల్ సూపర్‌వైజర్ రాములు మాట్లాడుతూ....సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవాలని సూచించారు.ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్ సోకిన వారి పట్ల వివక్షత చూపరాదన్నారు. హెచ్ఐవీ, టీబీ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈకార్యక్రమంలో వర్కర్ అనంతలక్ష్మి, గ్రామస్థులు ఉన్నారు.

## కాస్మిక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆక్యూపంక్చర్ అండ్ నాచురోపతి విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత క్యాంపును ప్రారంభించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి





రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్స్ సొసైటీ కాలనీ సొసైటీ ఆఫీస్ లో కాస్మిక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపంక్చర్ అండ్ న్యచురోపతి విద్యా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత క్యాంప్ ను ప్రారంభించిన కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి గారు. విద్య సంస్థ నిపుణులు మాట్లాడుతూ అలసట, ఒత్తిడి, నిద్రలేమి, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి మరియు తలనొప్పి వంటి అనేక రకాల అనారోగ్యాల నుండి చాలా మంది ఉపశమనం పొందడం జరుగుతుంది అని అన్నారు. డివిజన్ ప్రజలు ఉచిత క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ గారు కోరారు. ఈ కార్యక్రమానికి విద్యా సంస్థ నిపుణులు మంజుల, సత్య, స్పందన, బిందు , రామ చంద్రం, రవీంద్ర మరియు దుర్గ భాయ్ మహిళ అధ్యక్షురాలు కల్యాణి,సెక్రెటరీ అరుణ,ప్రసన్న,అనురాధ,స్వరూప,పుష్ప తదితరుల పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన మెదక్ పార్లమెంట్ గెలిచేది కాంగ్రెస్ పార్టీయే

**– యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్**



గజ్వేల్, మేజర్ న్యూస్; బిఆర్ఎస్ పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా మెదక్ పార్లమెంట్ స్థానాన్ని గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ అన్నారు. శనివారం గజ్వేల్ లో సర్దార్ ఖాన్ మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా తెలంగాణ ప్రజలపై ద్వేషం పెంచుకొని బిఆర్ఎస్ అగ్రనేతలు వ్యవహరిస్తున్న తీరును యావత్తు తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు దొరపోకడలకు విసిగిపోయి ఓడించారని, అయినా బిఆర్ఎస్ నాయకులు తమ పద్ధతి మార్చుకోకుండా ఓటమిపై ఆత్మ పరిశీలన చేసుకోకుండా ఓటమికి ప్రజలదే తప్పు అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అభివృద్ధి చారాణా చేసి అవినీతి పబ్లిసిటీకే అంకితమైన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడడం చూస్తుంటే దయ్యాలు వేదాలు పలుకుతున్నట్లు ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో తెచ్చిన సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసి మీడియా గొంతు నొక్కి ప్రజల పక్షాన పోరాటం చేసిన వారిపై ప్రతిపక్షాల నాయకులపై అక్రమ కేసులు బనాయించిన వీళ్ళు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు మరి ముఖ్యంగా మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఏదో పూర్తిగా అర్థమైందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి బిఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేయటానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అజ్గర్, సుదర్శన్, సమీర్, డప్పు గణేష్, అహ్మదీపూర్ బాల గౌడ్, మామిడ్యాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### – రైతుబంధు రుణమాఫీని అమలు చేయాలి
### – సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య




గజ్వేల్, మేజర్ న్యూస్; ధరణి వల్ల ఏర్పడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని భూ రికార్డులను సరిచేయాలని రైతు రుణమాఫీ, రైతుబంధును వెంటనే అమలు చేయాలని సిద్దిపేట జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ లో మీడియాతో మాట్లాడుతూ ధరణి ద్వారా రైతులు రికార్డుల్లో భూమి వివరాలు తక్కువ ఎక్కువగా పడడం అనేక మంది రైతుల యొక్క పేర్లు తప్పుగా నమోదు కావడం దీంతో గత అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. వెంటనే ధరణికి సంబంధించిన సాఫ్ట్వేర్ అప్డేట్ చేసి రైతుల భూ రికార్డును సరిచేయాలని, పాస్ బుక్ లో వచ్చిన తప్పులను సరిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని, రైతుల వ్యవసాయ పెట్టుబడికి అందించే రైతు బంధు పథకం డబ్బులు విడుదల చేయాలని అన్నారు. ఇప్పటికే ఎక్కువ గ్రామాలలో నాటు వేయడం జరిగిందని అనేక గ్రామాల్లో వరి నాటు వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా

# ప్రత్యేక ఓటరు... నమోదు శిబిరం పరిశీలన

## ఓటరు జాబితాలో డబల్ ఓట్లను ఓటరు జాబితాలో పేర్లు తొలగించాలి.

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



మొదటిపేజీ తరువాయి...

ఫారం 7 జనరేషన్ ఎలా చేస్తునారని ,బి.యల్.ఓ యాప్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదుకు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు వస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. ఫోటో, డబల్ ఎంట్రి మరియు ఇతర పొరపాట్లు లేకుండా సరిచేయాలని తెలిపారు. ఆదివారం కూడా ప్రత్యేక శిబిరాలు అన్ని పోలింగ్ బూతులలో కొనసాగుతాయని, ఓటర్లు ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నది, లేనిది పరిశీలించుకోవాలన్నారు. లేనివారు వెంటనే ఫారం-6 ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 సం. నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడంలో అవగాహన కలిగించాలన్నారు. ప్రత్యేక శిబిరాల అనంతరం బూతు స్థాయి అధికారులు,సూపర్వైజర్లు ఇంటింటా సర్వే చేపట్టి అర్హత గల ఏ ఒక్క ఓటరు మిగిలిపోకుండా ఓటరుగా నమోదయ్యేలా చూడాలన్నారు. ఓటర్ టర్న్ అవుట్ తక్కువగా ఉన్న చోట ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఓటరు జాబితాలలోని డబుల్ ఎంట్రిలను గుర్తించి రిమార్క్ లతో కూడిన చెక్ లిస్ట్ జాబితాను బి ఎల్ ఓ లకు ఇచ్చి ఇంటింటి సర్వే ద్వారా పరిశీలించి నివేదికను రూపొందించి అందజేయాల్సిందిగా సూచించారు. ఒకే కుటుంబం లోని ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కు కలిగివుండేలా ఓటర్ నమోదు చేయాలనీ పేర్కొన్నారు . మృతి చెందిన వారి మరణ ధ్రువీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యుల నుండి సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. వివిధ కారణాల వల్ల ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలు మారినట్లైతే, ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ఓటర్లకు తెలియజేయాలని, తద్వారా వారు పోలింగ్ సమయంలో గందరగోళానికి గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోగల్గుతారని కలెక్టర్ అన్నారు. జనవరి 20,21 తేదీలో శని,అది వారాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటరు గా నమోదు కావడానికి ఇదే చివరి అవకాశం కావున, జిల్లా ప్రజలు ఈ ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం మెదక్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు ,తహసీదార్లు శ్రీనివాస్, చంద్ర శేఖర్ , ఎంపిడిఓ గణేష్ రెడ్డి, బి ఎల్ ఓ సూపర్ వైజర్లు , బి ఎల్ ఓ లు ,తదితరులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధంతోనే మల్లేష్ బలి

- 22 గంటల్లో కేసును చేదించిన సంగారెడ్డి డిఎస్పి రమేష్
- ప్రియుడుతో కలిసి భర్తను కడతేర్చిక కసాయి భార్య
- ఐదుగురిపై కేసు నమోదు...రిమాండ్‌కు తరలింపు...
- వివరాలు వెల్లడించిన సంగారెడ్డి డీఎస్పీ రమేష్...



అందోల్ మేజర్ న్యూస్ : వివాహేతర సంబంధం ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. అయిదు కుటుంబాలను చిన్నాభిన్నం చేసింది. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడన్న నేపంతో కట్టుకున్న భర్తనే కడతేర్చింది కసాయి భార్య. అందోలు డబుల్ బేడ్ రూమ్ వద్ద నివాసం ఉంటున్న జోగిపేటకు చెందిన పాపన్నపేట మల్లేశం (30) శుక్రవారం ఉదయం కిడ్నాప్‌కు గురికాగా, శనివారం తెల్లవారుజామునా రాయమంపేట సమీపంలోని చెరువు గట్టుపై శ‌వమై కనిపించాడు. అందోలు డబుల్ బెడ్ రూమ్ వద్ద నివాసం ఉంటున్న పాపన్నపేట మల్లేశం శుక్రవారం తెల్లవారుజామునా కిడ్నాప్‌కు గురయ్యాడు. ఈ విషయంపై పోలీసులు మృతుని భార్య కల్పనను విచారించగా నిజనిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జోగిపేట పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శనివారం సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్ విలేకరులకు వెల్లడించారు. జోగిపేటకు చెందిన పాపన్నపేట మల్లేశంకు అందోలు మండలం మన్‌సాన్‌పల్లికి చెందిన కల్పనతో 2005లో వివాహం జరిగింది. మల్లేశం జోగిపేటలో ఐరన్ షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడి భార్య కల్పన వివాహనికి ముందే మన్‌సాన్‌పల్లికి చెందిన మస్యూరి మహేష్‌తో సంబంధం ఉంది. వివాహం తర్వాత కూడా అతనితో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తున్నది. ఈ విషయంపై మల్లేశం కుటుంబంలో తరుచూ గొడవలు జరుగుతుండేవి. తన భర్తను ఏలాగైన అడ్డుతప్పించాలని భావించి, ఆమె ప్రియుడు మస్యూరి మహేష్‌కి వివరించింది. దీంతో మస్యూరి మహేష్ రంగంపేటకు చెందిన తన మేనబావ ఉసికే అంబాజికి చెప్పగా, గతంలో పాత నేరస్తుడుగా ఉన్న రంగంపేటకు చెందిన తలారి మహేష్‌తో పరిచయం చేయించి, రూ.50 వేలకు హత్య చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆడ్వాన్సుగా రూ.5 వేలు ఇవ్వగా, పలుమార్లు మరో రూ.30 వేలను అందజేశాడు. ఇదే విషయాన్ని తన స్నేహితుడైన ఆటో డ్రైవర్ గంగారంకు చెందిన వజ్జరి మహేష్‌కు చెప్పడంతో అతను కూడా సహకరిస్తానని చెప్పాడు.

**హత్య జరిగింది ఇలా....**

వజ్జరి మహేష్ తన ఆటోలో ప్రియుడు మస్యూరి మహేష్‌లు జోగిపేటకు గురువారం రాత్రి చేరుకుని, ఆటోను బస్టాండ్‌లో పార్క్ చేశారు. జోగిపేట నుంచి టేక్మాల్‌కు వేల్లి మస్యూరి మహేష్‌కు తెలిసిన వ్యక్తికి సంబంధించిన స్విప్ట్ కారును సెల్ఫ్ డ్రైవ్‌గా అద్దెకు తీసుకున్నారు. అక్కడి నుంచి కారులో రంగంపేటకు వేల్లి, వైన్స్‌లో మద్యాన్ని కొనుగొలు చేసి, తలారి మహేష్‌ను కారులో ఎక్కించుకుని జోగిపేటకు చెరుకుని ఇండియన్ పెట్రోల్ పంపులో ఆ రాత్రి పడుకున్నారు. శుక్రవారం ఉదయం కల్పనకు ఫోన్ చేసి నీ భర్తను చంపడానికి వచ్చామని, బయటకు వచ్చే సమయాన్ని మాకు తెలియజే యాలని చెప్పారు. దీంతో ఆమె మల్లేశం ఉదయం 5:30 గంటల ప్రాంతంలో బయటకు వచ్చిన విషయాన్ని వారికి తెలిపింది. మల్లేశం బయటకు రాగానే అతని తలపై బండరాయితో మస్యూరి మహేష్ బలంగా కొట్టడంతో స్పృహ కొల్పోవడంతో, అతనిని కారులో వేసుకుని సంగుపేట వైపు వేళ్లారు. కారులో మల్లేశం చేతులను కట్టేసి, గొంతు నొక్కడం అతను కారులోనే మృతి చెందగా, మృతదేహాన్ని కారు డిక్కిలో వేసుకుని, రామయంపేట శివారు ప్రాంతానికి తీసుకేళ్లారు. శుక్రవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో సమీపంలోని ఓ చెరువు వద్ద మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించి, అక్కడి నుంచి పారిపోయారని డీఎస్పీ తెలిపారు. 22 గంటల వ్యవధిలోనే పోలీసులు ఈ కేసును చెధించడంపై సీఐ నాగరాజ్, ఎస్ఐలు అరుణ్‌కుమార్‌గౌడ్, క్రాంతి కుమార్, ఎస్ఐ?2 మొగులయ్య, ఎఎస్ఐ అంజయ్యతో పాటు సిబ్బందిని ఎస్పీ రూపేష్, డీఎస్పీ రమేష్ కుమార్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు కేసులో నిందితులు నేరం చేసినట్లు ఒప్పుకొవడంతో మస్యూరి మహేష్, పాపన్నపేట కల్పన, తలారి మహేష్, వజ్జరి మహేష్, ఉసికే అంబాజీలను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి


**: ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ ఐఎంఎస్ మేనేజర్ కాజా మొయినుద్దీన్..**



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : రహదారి నిబంధనలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ ఐఎంఎస్ మేనేజర్ ఖాజా మైనుద్దీన్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట శివారులోని 1601వ జాతీయ రహదారి పై జాతీయ రహదారి భద్రత మసోత్సవాల్లో భాగంగా పోలీస్ హైవే పెట్రోలింగ్ సిబ్బంది ప్రాజెక్ట్ హైవే పెట్రోలింగ్ సిబ్బంది వాహనదారులకు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు.. వాహన దారులు వాహనాలను వ్యతిరేక మార్గంలో నడపరాదని మద్యం సేవించి నడపరాదని వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ వాడకూడదని పలు సూచనలు చేశారు.. పలు వాహనాలకు వెనుక వైపున రెడ్ .. ఎల్లో రంగుల స్టిక్కర్లను అతికించడంతోపాటు కరపత్రాలను అందజేశారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ హైవే పెట్రోలింగ్ ఏ ఎస్ ఐ షరీఫ్ కృష్ణయ్య.. వీఆర్వో శివకుమార్ ఆర్పిఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా విక్రయించాలి

**: జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్.**



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఈపాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు పేర్కొన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. రైతులకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని రైతులకు నాణ్యమైన ఎరువులను ఎమ్మార్పీ ధరలకే గ్రహించాలని సూచించారు.. యాసంగి పంట సాగు సంబంధించిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.. ఏ ఈ ఓ లు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులు ఎలాంటి పంటలను పండిస్తున్నారు నమోదు చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం రేగోడు టేక్మాల్ పెద్ద శంకరంపేట మండలాల ఎరువుల దుకాణాల డీలర్స్.. ఏడిఏ రాంప్రసాద్... వ్యవసాయ అధికారులు రాజేష్ కుమార్.. జావేద్ .. ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు...

# సూర్యదినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసిల్దార్ కె సురేఖ



కోహెడ మేజర్ న్యూస్: సూర్యదినపత్రిక 2024 క్యాలెండర్ ను కోహెడ తహసిల్దార్ సురేఖ శనివారం ఆవిష్కరించారు. కోహెడ మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సురేఖ చేతిలో మీదగా సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించి. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు సూర్య దినపత్రిక మరింత చేరువ కావాలన్నారు సూర్య యజమానికి, రిపోర్టర్లకు తాసిల్దార్ సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో.. సూర్య జర్నలిస్ట్ లు వట్టిపల్లి శ్రీనివాస్ రెడ్డి, గుర్రాల రాజేందర్రెడ్డి, పాము నాగరాజు, డిప్యూటీ తాసిల్దార్ కరెడ్ల రాజి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సురేందర్,ఆర్ఐ హరీష్ రావు,సర్పంచ్ లోనే సుజాత మల్లేశం, ధరణి ఆపరేటర్ హరీష్,కంప్యూటర్ ఆపరేటర్ కొండపాక బాలకృష్ణ, ముడికే శ్రీనివాస్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి



గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో జరుగుతున్న సిసి రోడ్ పనులను శనివారం మున్సిపల్ ఛైర్మన్ ఎన్సీ.రాజమౌళి గుప్త పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. రోడ్డు వేసిన తరువాత క్యూరింగ్ చక్కగా చేసి, పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వారి వెంట స్థానిక కౌన్సిలర్ బొగ్గుల చందు, వార్డ్ అధ్యక్షులు బాకీ స్వామి, సోషల్ మీడియా అధ్యక్షులు కరీం, నాయకులు అటుకూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి మూడు గేదెల మృతి

**: దాదాపు లక్ష 30 వేల రూపాయల ఆస్తి నష్టం**



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్ షాక్ తగిలి మూడు గేదలు మృతి చెందిన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధిలోని రామోజీ పల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళితే రామోజీ పల్లి గ్రామ శివారులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు తెగిపోవడంతో ఇంటికి వస్తున్న మూడు గేదెలు విద్యుత్ షాక్ తది అక్కడికక్కడే చెందాయని గ్రామస్తులు పేర్కొన్నారు.. రామోజీ పల్లి గ్రామానికి చెందిన బాసాడ సురేష్ చెందిన 50వేల రూపాయల గేదె.. శ్రీశైలం కు చెందిన 40 వేల రూపాయల గేదె.. హనుమంతు గారి వెంకటేశం కు చెందిన 40 వేల రూపాయల గేదె లు అక్కడికక్కడే మృతి చెందాయి.. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన జరిగినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. శనివారం పెద్ద శంకరంపేట ఎస్సై బాలరాజ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి విద్యుత్ షాక్ తో మృతి చెందిన గేదెలకు ఇన్సూరెన్స్ ఇప్పించేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసద రాజు.. గ్రామస్తులు చందర్ దేవిదాస్ నాగయ్య.. ఆగమయ్య సామయ్య రాములు తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా స్థాయి వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన ఫలితాలు విడుదల

## జిల్లా కలక్టర్ రాజర్షి షా.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ హైదారాబాద్ వారి ఆదేశాల మేరకు ఈ నెల 18,19 వ తేదీ ల లో జిల్లా స్థాయి వైజ్ఞానిక, గణిత,పర్యావరణ ప్రదర్శనను వర్చువల్ పద్ధతిలో నిర్వహించడం జరిగినది. ఈ ప్రదర్శనలో మొత్తం 181 ఎగ్జిబిట్స్ ఆన్లైన్ లో నమోదు చేయబడ్డయన్నరు. మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా: హుస్సేన్ నేతృత్వం లో నీ కళాశాల అధ్యాపకుల అధ్వర్యంలో మూల్యాంకనం చెయ్యడం జరిగింది. ఈ ఫలితాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ మొత్తం ఐదు అంశాలలో సీనియర్,జూనియర్ విభాగాలుగా ప్రతి అంశం లో ముగ్గురిని ఎంపిక చేయడం జరిగిందని,మొదటి స్థానం పొందిన విద్యార్థులు మాత్రమే వర్చువల్ పద్ధతిలో జరిగే రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక గణిత పర్యావరణ ప్రదర్శనలో పాల్గొంటారన్నారు. విజేతలను అభినందించారు. ఇదే స్ఫూర్తి తో రాష్ట్ర స్థాయి లో జరిగే ప్రదర్శనలో పాల్గొని మెదక్ జిల్లా కు మంచి పేరు తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, డి ఇ ఒ రాధా కిషన్,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మండల విద్యాధికారి నీలకంఠం,మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ మండల రెడ్డి సంఘం ఎన్నిక

## – అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



కోహెడ మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని కిష్ట స్వామిగుట్ట ఆవరణలో ఏర్పాటు చేసిన రెడ్డి సంఘం ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రెడ్డి సంఘం అధ్యక్షుడిగా నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.రెడ్డి సంఘానికి నా వంతు కృషి చేస్తాననితెలిపారు.నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులు గా సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొల్ల రాంరెడ్డి, పబ్బతి సంజీవరెడ్డి,ప్రధాన కార్యదర్శి జాప రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నాడి లక్ష్మారెడ్డి, గవ్వ కిషన్ రెడ్డి, కోశాధికారి ప్రహల్లాద రెడ్డి, సహాయ కార్యదర్శి గడ్డం దుర్గారెడ్డి, గుమ్మిడాల శివారెడ్డి, యువత అధ్యక్షులుగా కరివేద అఖిల్ రెడ్డి, సలహాదారులు గా దొమ్మాట జగన్ రెడ్డి, సింగిరెడ్డి మల్లారెడ్డి, రామంచ రామచంద్రారెడ్డి, సంపంగి నారాయణ రెడ్డి, చాడ సుదర్శన్ రెడ్డి, శూర్కోటి శ్రీనివాస్ రెడ్డి లను, ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘ నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి,పెరుగు నరేందర్ రెడ్డి, గొట్టం తిరుపతిరెడ్డి, నక్క పరమేశ్వర్ రెడ్డి,బద్దం తిరుపతిరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, కరివేద నర్సింహారెడ్డి, గ్రామ రెడ్డి సంఘ అధ్యక్షులు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

## – తహసిల్దార్ కే సురేఖ



కోహెడ మేజర్ న్యూస్ : హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు కోహెడ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కే సురేఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలోని వివిధ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించగా ఇందులో భాగంగా తేదీ01-01-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నూతన ఓటరు గా నమోదు చేసుకోగలరని ఓటరు జాబితా లోని తమ ఓటరు గుర్తింపు కార్డు లో ఏమైనా సవరణలు ఉన్నచో సరిచూసుకొని సంబంధిత బి ఎల్ వో లకు సంబంధిత పత్రాలు సమర్పించి సరిచేసుకోగలరని ఇందుకోసం నేడు రేపు వివిధ గ్రామాల లలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినదని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోగలరని ఇట్టి సమావేశంలో వివిధ పార్టీల నాయకుల ద్వారా ప్రజలను కోరడమైనది ఇట్టి సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నుండి నాయకులు తహసిల్దార్ ఆహ్వానం మేరకుహాజరయ్యారు.కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య,సిపిఐ మండల కార్యదర్శి ముంజ గోపి,బిఆర్ఎస నాయకులు మెతుకులింగారెడ్డి, బందల బాలకిషన్, వార్డు సభ్యులు వేల్పుల వెంకటస్వామి, భీమిరెడ్డి తిరుపతిరెడ్డి రాజకీయ నాయకులు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# టీజీపీఏ జిల్లా నూతన కార్యవర్గం



బెజ్జంకి, సూర్యన్యూస్: తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్(టీజీపీఏ) జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల కమిటీ ఎన్నికలు జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా. జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని పెరకబండ గ్రామానికి చెందిన వడ్లూరీ పర్శరాం,కల్లేపల్లి గ్రామానికి చెందిన బిగుల్ల రాజు కార్యనిర్వాహక కార్యద ర్శిగా,రొడ్డ ఐలయ్య సంయుక్త కార్యద ర్శిగా,మంకాల రాజు కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైనట్లు అంబాల ప్రభాకర్ ప్రకటించారు. అనంతరం ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీజీపీఏ జిల్లా కార్యవర్గ కమిటీలో బెజ్జంకి మండలానికి సముచిత స్థానం కల్పించిన రాష్ట్ర కమిటీకి వడ్లూరీ పర్శరాం కృతజ్ఞతలు తెలిపారు.

# మనస్సు నియంత్రణతోనే జీవితంలో విజయం




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేట పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు పీస్ ఆఫ్ మైండ్ అండ్ గోల్ సెట్టింగ్ అనే అంశంపై హైదరాబాద్ ఐటిఐ ప్రొఫెసర్ డాక్టర్ గజేంద్రనాథ్ చౌదరి గారిచే సెమినార్ క్లాసులు మరియు వ్యక్తిత్వ వికాస సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మనస్సు యొక్క నియంత్రణ,మన అలవాట్లు, మనము చేసే సాంగత్యమే మన యొక్క జీవిత గమ్యాన్ని నిర్ణయిస్తుందని అన్నారు. విద్యార్థులు ఎప్పుడు ఒకరితో మరొకరిని పోల్చుకోకూడదని అన్నారు విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ డైరెక్టర్లు రఘు వర్ధన్ రెడ్డి అమరేందర్ రెడ్డి నీలకంఠం కరస్పాండెంట్ పూల వెంకటేశం లెక్చరర్లు చంద్రశేఖర్ గంగయ్య సునీత వరలక్ష్మి ప్రియాంక రాజు శ్రీకాంత్ ప్రవీణ్ సంగమేశ్వర్ రెడ్డి నర్సింలు మరియు గడీల గణేశం ముస్కాన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతారామ చంద్రుల కరపత్రాన్ని ఆవిష్కరించిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానము గ్రామము అనంతసాగర్ గ్రామ ప్రజలు అయోధ్య బాల రాముడి విగ్రపతిష్ట సందర్భంగా అనంతసాగర్ గ్రామంలో శ్రీరామ మందిరంలో నిర్వహించు కార్యక్రమముల కరపత్రాన్ని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు తన నివాసంలో ఆవిష్కరించడం జరిగింది. తేది 22-01-2024 సోమవారం రోజున స్వామి వారికి అభిషేకము, గణపతి పూజా, పుణ్యాహావచనము, నవగ్రహ పూజా, శ్రీరామ జయరామ జయ జయ రామ స్వాహాకార మహా యజ్ఞము, యజ్ఞ పరిసమాప్తి తదుపరి అన్నదానం కార్యక్రమము నిర్వహించబడును. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని పులిమామిడి రాజు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అనంతసాగర్ ఎంపీటీసీ రేణుక ప్రభాకర్, తూర్పు వెంకటేశం, దయాసాగర్, రాజమౌళి గౌడ్, వీరేశం, హరీష్ కుమార్, ఆనంద్, గుణాకర్, సాయి, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుండు రవికుమార్



సదాశివపేట సూర్య మెజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సదాశివపేట 6 వ వార్డు (కాంగ్రెస్) కౌన్సిలర్ గుండు రవికుమార్ నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా చైర్మన్ ప్రవీణ్ బాలే చేతుల మీదుగా గుండు రవికుమార్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా గుండు రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత బీఆర్ఎస్ పాలనలో చేనేతల జీవన ప్రమాణాల్లో ఆశించిన ఫలితాలు కనిపించలేదన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి (నేత– వృత్తి) చేనేత సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారని గుండు రవికుమార్ పేర్కొన్నారు. టిపిసిసి చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను నియమించినందుకు గుండు రవికుమార్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్య ఆరోగ్య రంగానికి గొడ్డలి పెట్టులాంటి

# జీవో 142 వెంటనే రద్దు చేయాలి

## వైద్య ఆరోగ్యశాఖ యూనియన్లు, అసోసియేషన్స్ డిమాండ్






తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వైద్య ఆరోగ్య రంగానికి గొడ్డలి పెట్టు లాంటి జీవో 142 వెంటనే రద్దు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ లోని అన్ని యూనియన్లు,క్యాడర్ ,అసోసియేషన్స్ ఏకతాటి పైకి వచ్చి గత ప్రభుత్వం పైకి ఒత్తిడి తీసుకువచ్చి తాత్కాలికంగా ఆపివేయడం జరిగిందని తెలిపింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని కోఠి లో ఉన్న, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సమక్షంలో.. ఆ కార్యాలయంలోని అన్ని ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్లు, ముక్తకంఠంతో 142 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి డైరెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ,యూనియన్లు అసోసియేషన్లు తెలిపిన నిర్ణయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఒకవేళ 142 జీవో రద్దు చేయని యెడల వైద్య ఆరోగ్యశాఖ లోని మొత్తం ఉద్యోగుల అభిప్రాయం మేరకు యూనియన్లు,అసోసియేషన్లు కలిసి ఫిబ్రవరి 4 వరకు చూసి, 5వ తేదీ నుండి ఆందోళన కార్యక్రమం చేపడతాం అన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య రంగాన్ని పటిష్టపరిచేందుగాను మానవ వనరులను హేతుబద్ధీకరించేందుకు గత ప్రభుత్వం విడుదల చేసిన, జీవో ఎం.ఎస్ నెంబర్ 142 లోప భూ ఇష్టంగా ఉందని 142 జీవో రద్దు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి ఈ జీవోను రద్దు చేయాలని కోరారు. ఈ మధ్యలో కొంతమంది అధికారులు మళ్లీ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి ఈ జీవోను ఇంప్లిమెంటేషన్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని, నూతనంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ ఈ జీవోను అన్ని సంఘాలతో.. ఈనెల 20వ తేదీన చర్చించిన తర్వాత తదుపరి గవర్నమెంట్ కు విన్నవిస్తామని వ్రాతపూర్వకముగా ఇవ్వడం జరిగిందన్నారు. మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడం కోసంచేయాల్సి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో అపార మైన అనుభవం ఉన్న, క్షేత్రస్థాయి లో పనిచేసిన వైద్య ఆరోగ్య రాష్ట్ర ఉన్నతాధికారుల నుండి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులనుండి క్షేత్రస్థాయి సమాచారాన్ని, సలహాలు సూచనలు తీసుకోకుండ తమ ఇష్టానుసారంగా ఈ జీవోను విడుదల చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4318 పోస్టులను రద్దు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ.. దీన్ని వెంటనే రద్దు చేయాలని 142 జీవో రద్దు పోరాట కమిటీ పేర్కొంది. హేతుబద్ధీకరణ అంటే వైద్య ఆరోగ్య శాఖ కనీసం 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేస్తారని అనుకుంటున్నాం. కానీ రాబోవు తరాలకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖలో 142 జీవో ద్వారా సివిల్ సర్జన్ స్పెషలిస్టులు ,రాష్ట్ర ఉన్నతాధికారి తనకు సంబంధించిన స్పెషాలిటీ డాక్టర్లను సీనియార్టీతో సంబంధం లేకుండా, జిల్లాలకు డిఎంహెచ్ఓ లుగా, ఏడిపియె హెచ్ఓ గా నియమించడం సర్వీస్ రూల్స్ కు వ్యతిరేకమని,డిప్యూటీ డిఎం, డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసులను, టిబి సానిటోరియం ,రాష్ట్ర స్థాయి శిక్షణా కేంద్రాలు తదితర శాఖలను ఎత్తివేయడాన్ని ఖండించారు. కొన్ని పోస్టులను అవసరం లేదని రద్దు చేయడం అప్రజాస్వామిక అన్నారు. అందరూ పని చేస్తేనే నేడు దేశంలో తెలంగాణ రాష్ట్రం వైద్య రంగంలో మూడో స్థానం లో ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ జీఓ ద్వారా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం పటిష్ట పరిచేందుకు కొత్తగా జాయింట్ డెరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్,పరిపాలన అధికారులు, కార్యాలయ పర్యవేక్షకులు, సీనియర్ అసిస్టెంట్, తదితర పోస్టులు సృష్టించిన పాత డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పోస్టు ను క్రియేట్ చేయలేక పోవడము లోని చిదంబర రహస్యం ఏమిటో తెలియడం లేదని వాపోతున్నారు. అంతేకాకుండా నూతన జిల్లాలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మాత్రం నూతన పోస్టులు క్రియేట్ చేయక పోవడంతో పాటు ఉన్న పారా మెడికల్ సిబ్బంది పోస్టులను ఎత్తివేయడం, సిహెచ్ వోలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ చేసిన హెల్త్ ఎడ్యుకేటర్లను పరిగణ లోకి తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. 142 జీవో లో పేర్కొన్న అనెక్సర్స్ 4,8 ఆదారంగా పనిలో లేని ఇన్సిట్యూట్స్ పేరు తో రద్దు చేస్తున్నవి 123 ( పిపి యూనిట్స్)ఇది ఎంత హాస్యాస్పదమైనదంటే... టీవీవీపీ హాస్పిటల్స్ కు అనుబంధంగా ఉంటూ పుట్టిన పిల్లలకు ప్రతి రోజు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుంది. హెల్త్ అసిస్టెంట్స్, సూపర్వైజర్ సిబ్బంది, మిగతా సిబ్బంది కనీసం 10 మంది పనిచేసే పిపి యూనిట్ ఏవిధంగా నాన్ ఫంక్షనింగ్ యూనిట్ అనేది తయారు చేసిన మహానుభావునికి తెలియాలి. 123 ఇన్సిట్యూట్ ను రద్దు చేయడంతో,ఈ డిపార్ట్మెంట్ కోల్పోతున్న ఉద్యోగాలు 4318 వీటిలో ముఖ్యమైనవి. ఆఫీస్ సబార్డినేట్స్ 702 ,ఎమ్మెన్వోలు -227, ఎస్ఎన్ఓ లు -56 హెల్త్ అసిస్టెంట్ మెల్స్ -447 ,తోటి, కామాటి, క్లీనర్ , వాచ్మెన్ మొదలైన నాల్గవ తరగతి పోస్ట్ లు దాదాపుగా మరో 300 పైచిలుకు పోతున్నాయి. ఇక ఆరోగ్య కేంద్రాల్లో హౌస్ కీపింగ్ లాంటివి భవిష్యత్తులో కనుమరుగు అవుతున్నాయన్నారు. ఏపిఎమ్ఓ 298 , డిపిఎమ్ఓ 69, డ్రైవర్లు 195. ఇలా అనేక క్యాడర్ లు కనుమరుగై పోతాయి. అనేక్సర్ 4 -ఏ ప్రకారం 636 పిఎచ్సీ లు అన్నింటి లో స్టాఫ్ ఒకే విధంగా ఉండాలని ప్రయత్నం చేశారు. కానీ ఎక్కడకూడా సమాన నిష్పత్తిలో ఉన్న దాఖలాలు కనిపించడం లేదు, జిల్లాల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా వివిధ క్యాడర్లను విభజించినప్పుడు ఒక్కో జిల్లాకు ఒక్కో క్యాడర్ ను విభజిస్తూ ఇష్ట రాజ్యంగా విభజించారని వారు పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూర్పులో అటెండర్ / స్లీపర్, పోస్ట్ లేదు.సీనియర్ అసిస్టెంట్ /జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ లేదు. అంటే మెడికల్ ఆఫీసర్ కు డ్రాయింగ్ పవర్స్ లేదని చెప్పకనే చెబుతున్నారు. 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకి నైట్ వాచ్ మెన్ పోస్ట్ చూపించలేదు. రాత్రి వేళ లో మహిళా ఉద్యోగులను పని చేయమని చెప్పి సెక్యూరిటీ విషయం చూసుకోకపోవడం దురదృష్టకరం. కానీ కొంతమంది పాత ఉన్నతాధికారులు అత్యుత్సాహంతో ఈ జీవోను ఇంప్లిమెంటేషన్ చేయించడానికి దొడ్డివారిన ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, శ్యాంసుందర్, సీఐటీయూ నుండి యాద నాయక్, టిఆర్ఎస్ కెవి నుండి రాబట్టు బూస్, హెచ్ వన్ యూనియన్ నుండి సాయి రెడ్డి, మాస్ మీడియా ఆఫీసర్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్, కిరణ్ వెంకటేశ్వర్లు, సిహెచ్ ఓ అసోసి నుండి నెహ్రూ చందు,తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్లను సంఘం నుండి కలిముద్దీన్, శ్రీనివాస్, డాక్టర్ల అసోసియేషన్ నుండి వినోద్, లక్ష్మణ్, జయశ్రీ ఫార్మసీ అసోసియేషన్ నుండి సుదర్శన్ గౌడ్, ప్రసాద్, డీపీఎం అసోసియేషన్ నుండి దేవ్ సింగ్, ఏఎన్ఎం హెచ్.పీ అసోసియేషన్ నుండి రామలక్ష్మి, అనసూయ, రామేశ్వరి మహాల, వేణుగోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ కాలనీలో రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

కాప్రా,మేజర్న్యూస్ : చర్లపల్లి డివిజన్ పరిధిలోని జోసెఫ్ కాలనీ నుంచి నేతాజీ నగర్ వరకు 450 మీటర్ల మెయిన్ రోడ్డు నిర్మాణ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు ఈ సంధర్భంగా డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేసిన అనంతరం రోడ్డు నిర్మాణ పనులను చేపట్టామని,స్థానికులు రోడ్డు పూర్తి అయ్యే వరకు జీహెచ్ఎంసి సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,కాలనీ వాసులు,జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు



## ఆకట్టుకుంటున్న ఎన్కోర్-ఆల్కమ్ ఉత్పత్తులు

### అదానీ, రిలయన్స్ ప్రతినిధుల సందర్శన..



హైదరాబాద్: మేజర్ న్యూస్; హైదరాబాద్లోని హైటెక్స్ వేదికగా ఏస్టెక్ ట్రేడ్ ఫెయిర్ లో ఎన్కోర్-ఆల్కమ్ ఉత్పత్తులు ఆకట్టుకుంటున్నాయి. అదానీ పోర్ట్స్, లాజిస్టిక్స్ కార్పొరేట్ అఫైర్స్ ఏపీ, తెలంగాణ హెడ్ పి.అంజి రెడ్డి, రిలయన్స్ కార్పొరేట్ అఫైర్స్ ప్రతినిధి రవినాథ్ రెడ్డి శనివారం కంపెనీ స్టాల్ సందర్శించారు. ఎన్కోర్-ఆల్కమ్ ఫౌండర్, సీఎండీ అవుతు శివ కోటి రెడ్డి, ఆల్కమ్ డైరెక్టర్ జయంతి భాయ్ మనుభాయ్, ఎన్కోర్ డైరెక్టర్లు అవుతు పవన్ కుమార్ రెడ్డి, శ్రీ హర్షను ఈ సందర్భంగా వారు అభినందించారు. స్టాల్ లో 1.8 టన్నుల బరువున్న 18 అడుగుల ఎత్తన విండోను ప్రదర్శిస్తున్నామని ఎన్కోర్-ఆల్కమ్ ఫౌండర్, సీఎండీ అవుతు శివ కోటి రెడ్డి తెలిపారు. కంపెనీ తయారు చేస్తున్న విభిన్న, వినూత్న ఉత్పత్తులు ఇక్కడ కొలువుదీరాయని చెప్పారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

### చాక్లెట్ స్కూల్ 10వ వార్షికోత్సవం సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్న్యూస్ : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఎర్ర లలిత గార్డెన్ కాప్రా లో జరిగిన చాక్లెట్ స్కూల్ 10 వ వార్షికోత్సవం లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ గౌడ్,శ్రీకాంత్ , స్కూల్ ప్రిన్సిపాల్ మౌనిక , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పరిపాలనను తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : పేద ప్రజలకు నాణ్యమైన పరిపాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజల వద్దకే ప్రజా పాలన కాంగ్రెస్ అందిస్తుందని నర్సారెడ్డి భూపతిరెడ్డి పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనారిటీ కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్ అధ్వర్యంలో మైనారిటీ కాంగ్రెస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ నాయకులు జలీల్ ఖాన్, అబ్దుల్ గఫార్, సయ్యద్ షఫీ, ఎండి కమారుద్దీన్, ఎండి అజీమ్, ఎండి నాసిర్, ఎండి సల్మాన్, సబా బేగమ్ తదితరులు పాల్గొన్నారు.

# మై సిటీ మై హెరిటేజ్ వాక్ ఇన్ హైదరాబాద్





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి :ఇండోగోరిచ్, ఇంటర్ గ్లోబ్ ఫౌండేషన్ హైదరాబాద్ లోని కుతుబ్ షాహీలో తమ ఐదో హెరిటేజ్ వాక్ ను నిర్వహించాయి. మై సిటీ మై హెరిటేజ్' వాక్ పేరుతో మన దేశంలో వారసత్వం,సంస్కృతి ప్రాముఖ్యత గురించి అవగాహనను ప్రోత్సహిం చేందుకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండిగో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పీటర్ ఎల్బర్స్ మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రధాన పర్యాటక కేంద్రంగా కలకాలం నిలిచిపోయే ఆర్కిటెక్చర్ అని అన్నారు. సాంకేతిక పురోగమనాలు,గొప్ప సాంస్కృతిక, సుందరమైన అందాలకు ప్రసిద్ధి చెందిందని చెప్పారు. ఇండిగో హైదరాబాదు 54 దేశీయ,13 అంతర్జాతీయ గమ్యస్థానాలకు కలువుతోందన్నారు. తమ ఐదవ హెరిటేజ్ వాక్ ద్వారా కుతుబ్ షాహీ రాజవంశం, హైదరాబాద్ పట్టణం గొప్ప చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన ఈ మధ్యయుగ మైలురాళ్ల అన్వేషణ, పరిరక్షణకు సహకరించేందుకు తాముసంతోషిస్తు న్నామన్నారు .భారత్ లో ఎక్కువగా ఇష్టపడే పర్యాటకాన్ని బలోపేతం చేయడం,హైదరాబాద్ గొప్ప చరిత్రను ,సంస్కృతిని అందరికి చేరువ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఇంటర్ గ్లోబ్ ఫౌండేషన్ ఛైర్పర్సన్ రోహిణి భాటియా మాట్లాడుతూ ..ఈసారి హైదరాబాదులో మరో విజయవంతమైన హెరిటేజ్ వాక్ ను నిర్వహించడం చాలా ఆనందం గా ఉందన్నారు. కుతుబ్ షాహీ కాంప్లెక్స్ హైదరాబాద్ గొప్ప సాంస్కృతిక, ప్రకృతి అందాల ఆకర్షణీయమైన చారిత్రక నేపథ్యానికి ప్రతీక అని అన్నారు.తాము కుతుబ్ షాహీ సమాధులు ,సమానత్వ విగ్రహం గుండా వెళ్లే సమయంలో మన సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించే అవసరాన్ని గుర్తు చేసుకున్నామన్నారు. 'మై సిటీ మై హెరిటేజ్' ప్రచారం భారతదేశ సాంస్కృతిక, చారిత్రక సంపదను పెంపొందించేందుకు ఇంటర్బ్ ఫౌండేషన్ కృషి చేస్తోందన్నారు. ఈ హెరిటెజ్ వాక్ భారతదేశ నిర్మిత, సహజ వారసత్వాన్ని సంరక్షించడం ,ప్రోత్సహించడం అనే లక్ష్యంతో ముందుకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'మై సిటీ మై హెరిటేజ్' నవంబర్ 2022లో ప్రారంభమైన విషయం తెలిసిందే. భారత్ లోని పది నగరాలలో విభిన్న వారసత్వం, సాంస్కృతిక అంశాలను అన్వేషిస్తూ.. డాక్యుమెంట్ చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా రెండు వందల కంటే ఎక్కువసాంస్కృతిక ఆసక్తికర అంశాలు గుర్తించారు.కల్చరల్ మ్యాపింగ్ కథనాలు,సెల్ఫ్-గైడెడ్ ట్రైల్స్, లిస్టిల్స్, మ్యూజియం మ్యాపింగ్,కల్చరల్ క్యాలెండర్లు , ఫోటోగ్రఫీ మొదలైన వాటితో సహా అభివృద్ధి చేసిన మెటీరియల్ రూపంలో సేకరించారు. ప్రస్తుతం ప్రింట్,డిజిటల్ ఫార్మాట్లలో ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## పరస్పర ఒప్పందాలు చేసుకున్న ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్, ఎమ్ఎస్‌టి ఏవియేషన్ సంస్థలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :హైదరబాద్ కి చెందిన ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్ మరియు ఆస్ట్రీయా దేశానికి చెందిన ఎమ్ఎస్టీ ఏవియేషన్ సంస్థ పైలట్ శిక్షణకు సంబంధించి హైదరాబాద్ లో జరుగుతున్న వింగ్స్ ఇండియా 2024 ఎగ్జిబిషన్ లో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా పైలట్ శిక్షణ కోసం ఎమ్ఎస్టీ ఏవియేషన్ సంస్థ మూడు అత్యాధునిక ఏ 320 నియో , బి737 మ్యాక్స్ 2024 ఎయిర్ ఫాక్స్ ఫుల్ ఫ్లైట్ సిమ్యులేటర్‌ల ట్రైనింగ్ సర్వీస్ లను ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్ కి అందిచనుంది. ఈ ఒప్పందంపై భాగస్వామ్యులైన ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్, డైరెక్టర్ కౌశిక్ మానేపల్లి మాట్లాడుతూ... ఆర్బిట్ ఫ్లైట్ ట్రైనింగ్ సెంటర్‌లో ఏ .ఎం.ఎస్.టి సహకారం ద్వారా మెరుగైన పైలట్ శిక్షణను అందిస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఆయన అన్నారు. సరికొత్త అనుకరణ సాంకేతికతతో దాని శిక్షణా సౌకర్యాలను మెరుగుపరచడానికి ఆర్బిట్ యొక్క మిషన్‌లో ఒక పెద్ద పురోగతిని సూచిస్తుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఇరు సంస్థలు తమ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

# టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపు

## రూ.1.12 కోట్ల వరకు బీమా వర్తింపు.. యూబీఐతో టీఎస్ ఆర్టీసీ ఒప్పందం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తమ ఉద్యోగులకు ప్రమాద బీమా పెంపుపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ)తో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) ఒక ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం.. రూ.40 లక్షల నుంచి రూ. ఒక కోటికి ప్రమాద బీమా పెరిగింది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో శనివారం ప్రమాద బీమా పెంపుపై టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఐపీఎస్, యూబీఐ సీజీఎం అండ్ జోనల్ హెడ్ భాస్కర్ రావులు ఈ మేరకు ఒప్పందం చేసుకున్నారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి ఈ ప్రమాద బీమా వర్తించనుంది. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్(యూఎస్ఎస్ఏ) కింద రూ.కోటి ప్రమాద బీమాను అందించనున్నారు. రూపే కార్డు ద్వారా మరో రూ.12 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే మొత్తంగా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను యూబీఐ సహకారంతో బాధిత కుటుంబాలకు సంస్థ అందించనుంది. ఫిబ్రవరి 1 వ తేది నుంచి ఈ ప్రమాద బీమా అమల్లోకి వస్తుంది. ఈ సందర్భంగా సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఎలాంటి ప్రీమియం చెల్లింపు లేకుండా రూ.1.12 కోట్ల వరకు ప్రమాద బీమాను పెంచడం శుభపరిణామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బంది కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రమాద బీమాను పెంచాలని కోరగానే అంగీకరించిన యూబీఐ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రమాద బీమా పెంపు అంశాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారని, ఇది సిబ్బందికి ఎంతో మేలు చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారని చెప్పారు. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ కింద రోడ్డు ప్రమాదాల్లో మరణించిన 12 మంది సిబ్బంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.40 లక్షల చొప్పున అందజేశామని తెలిపారు. గతంలో శాలరీ శ్లాబులతో ప్రమాద బీమా ఇచ్చేవారని, ఈ కొత్త ఒప్పందంలో శాలరీ శ్లాబులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క సిబ్బందికి రూ.ఒక కోటి ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. రూపే కార్డు ఉంటే మరో రూ.12 లక్షల బీమా అందుతుందని వివరించారు. సిబ్బంది, ఉద్యోగుల శాలరీ అకౌంట్స్‌ను రెండేళ్ల క్రితం యూబీఐకి టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం మార్చిం దని, ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉందని చెప్పారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయే కుటుంబ సభ్యులకు సంస్థ అండగా నిలుస్తోందని, వారు ఆత్మ స్థైర్యం, ధైర్యం కోల్పోకుండా ఉండేందుకు బాధిత కుటుంబానికి ఈ ఉచిత ప్రమాద బీమా ఆసరాగా నిలుస్తుందన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు గుర్తు చేశారు. యూబీఐ ఉచిత ప్రమాద బీమాపై సిబ్బందికి అవగాహన కల్పించాలని, యూఎస్ఎస్ఏ ఖాతాలో ఉందో.. లేదో చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రూపే సెలక్ట్ కార్డును తీసుకుని, దానితో లావాదేవీలు చేసుకోవాలని, అప్పుడే రూ.12 లక్షల ప్రమాద బీమాను పొందగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఈడీలు ఎస్.కృష్ణకాంత్, పీవీ మునిశేఖర్, వినోద్ కుమార్, వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, సీపీఎం ఉషాదేవి, యూబీఐ జనరల్ మేనేజర్ కృష్ణన్, డిప్యూటీ జోనల్ హెడ్‌లు రవి కుమార్, అర్విందర్ కుమార్, సికింద్రాబాద్ రీజినల్ హెడ్ అరుణ్ కుమార్ తో పాటు టీఎస్ఆర్టీసీ హెచ్ వోడీలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని ఉమెన్స్ కాలేజీలో పోలింగ్ బూత్‌ను పరిశీలించిన డిఎంసి బాలయ్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా గోషామహల్ నియోజకవర్గం గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని ఉమెన్స్ కాలేజీలోగల బూత్ నెం.81,82,83 కేంద్రాలను గోషామహల్ సర్కిల్-14 డి.ఎం.సి. బాలయ్య, సూపర్‌వైజర్ నవీన్,గోపికృష్ణ,స్వప్న,సుజాత బూత్‌స్థాయి లెవల్ అధికారులు పాల్గొని పోలింగ్ బూత్‌లను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు బద్దం సతీష్‌గౌడ్ ప్రత్యేకంగా డి.ఎం.సి.కి ఇక్కడి సమస్యలను వివరించారు.

## తనికెళ్ళ భరణికి బాపు పురస్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ - సినీ నటుడు తనికెళ్ళ భరణి కి సినీదర్శకుడు చిత్రకారుడు బావు పురస్కారాన్ని త్యాగరాయ గానసభ లో ప్రదానం చేసారు.బావు 90వ జయంతి ని కళా నిలయం సంస్థ ఏ.సురేందర్ /పుష్పలత నిర్వహించారు.సంక్రాంతిని పురస్కరించుకుని సంక్రాంతి సుందరి శీర్షికన రాగ రంజని అశ్వినీ కులకర్ణి ప్రియాంక దీప్తి శ్రీ లను సత్కరించారు.సుమారు 17మంది చిత్రకారులకు సత్కరించి సర్టిఫికెట్స్ అవార్డులను ప్రదానం చేశారు.జై ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి బాలల పేర్లను చిత్రాలను నమోదు చేయడం విశేషం.విజయ బాబు ఓలేటి పార్వతీశం తదితరులు అతిథులుగా హాజరయ్యారు.

## రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం రూపొందించిన క్యాలండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర బిసి మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర బి.సి. శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరి శంకర్ చేతులమీదుగా క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ ప్రత్యేకంగా రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణ కులస్థులు ఏదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. అందుకు రాష్ట్ర మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించి, నాయీ బ్రాహ్మణ కులస్థులు ఏదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని తగిన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యు. రాములు,రాష్ట్ర సలహాదారులు కోట్ల రామకృష్ణ,రాష్ట్ర కోశాధికారి శివకుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి రమేష్ కోడిచెర్ల తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు కావాలి

- ప్రజలు ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.
- ప్రత్యేక శిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పిలుపు నిచ్చారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు-చేర్పులకు అవకాశం కల్పిస్తూ పోలింగ్ బూత్ ల పరిధిలో శని, ఆది వారాలలో ( 20, 21 తేదీలలో) ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం పలు పోలింగ్ బూత్ లను సందర్శించి పరిశీలించారు. సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓ ట రు నమోదు శిబిరాల నిర్వహణ తీరుతెన్నులు పరిశీలించారు. ఆయా బి ఎల్ ఓల వద్ద గల ఓటరు జాబితాలను పరిశీలించారు. ప్రత్యేక శిబిరంలో అప్పటి వరకు ఎంత మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నారు? ఎన్ని ఫారమ్ - 6, ఫారం -8 వచ్చాయని ఆరా తీసారు. ఆయా పోలింగ్ బూత్ లకు సంబంధించి ఓటర్ జాబితాలను పరిశీలిస్తూ చనిపోయిన, డూప్లికేట్ ఓటర్లకు సంబంధించి ఎన్ని వచ్చాయి? చనిపోయిన ఓటర్ల పేర్లు తొలగించారా? అంటూ ఆరా తీశారు. సంబంధిత బిఎల్వోలు చెప్పిన మేరకు ఓటర్ జాబితాలో ఆయా వివరాలను పరిశీలించారు. కొత్త ఓటర్ నమోదు ఉన్నాయా, ఇప్పటివరకు ఫారం - 6 ఎన్ని వచ్చాయి అన్న వివరాలను ఆయా బి ఎల్ ఓ లను అడిగి తెలుసుకున్నారు. తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులకు ఆలస్యంగా వచ్చిన బిఎల్ఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించాలని, బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శనివారం,ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓ ట రు నమోదు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక క్యాంపులను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితాలో చనిపోయిన వారెవరూ ఉండకూడదని, వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని, ఆయా నిబంధనలను పాటించాలని బి ఎల్ ఓ లకు సూచించారు. ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జనవరి1,2024 నాటికి 18 సంవత్సరాలు నిండినయువతీ,యువకులు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. అనంతరం తారా డిగ్రీ కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ కలెక్టర్ ను సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలో ఎంతమంది విద్యార్థులున్నారు? అందరూ ఓటరు గా నమోదయ్యారా? ఈ రెండు రోజులు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇంకా అర్హత ఉండి ఓ ట రుగా నమోదు కాని విద్యార్థులు ఓ ట రు గా నమోదయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ ,తహశీల్దార్లు, తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, తదితరులు ఉన్నారు.

# అర్హత కలిగిన జర్నలిస్టులను... సాదరంగా ఆహ్వానిస్తుంది టీ.వై.జె.ఎఫ్..!

- జర్నలిస్టులను కాపాడుకోవడమే డాక్టర్. తనుగుల లక్ష్యం..!
- సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్మెడ అనిల్ కుమార్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ సోషల్ యూట్యూబ్ శాటిలైట్ డిజిటల్ మీడియా రంగాల విలేకరుల సమస్యలపై సంఘటితంగా పోరాటం సాగిస్తే సమస్యలకు పరిష్కార మార్గాలు సులభం అవుతాయి అని సంగారెడ్డి జిల్లా టి.వై.జె.ఎఫ జిల్లా అధ్యక్షులు చల్మెడ అనిల్ కుమార్ అన్నారు. సంఘం అభివృద్ధి చెందుతున్న తరుణంలో జిల్లాలో కానీ రాష్ట్రంలో కానీ పనిచేస్తున్న అన్ని రంగాల జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా, శాటిలైట్ మీడియా వివిధ రంగాలలో పనిచేస్తున్న మిత్రులందరినీ సాదర ఆహ్వానం పలుకుతంది టీ.వై.జె.ఎఫ్.మా సంఘంలోఎలాంటి డబ్బులు కట్టడం ఉండదు. మా సంఘ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు డాక్టర్. తణుగుల జితేందర్ రావు గారు మన మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ పి.వి నరసింహారావు గారి కుటుంబానికి సంబంధించిన వారు. అంతేకాకుండా టీ.వై.జె.ఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ పి.వి, ప్రభాకర్ రావు ఈయన స్వయానా మన ప్రియతమ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి చిన్న కుమారుడు.ఉన్నత లక్ష్యాలు కలిగిన వీరు ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా క్రమశిక్షణ కలిగిన విలేకరులు సంక్షేమం కోసం అనునిత్యం పోరాటం సాగిస్తున్నారు. కనుక రండి అందరం ఏకమై పోరాటం చేద్దాం...! క్రమశిక్షణకు మార్గం టీ.వై.జె.ఎఫ్ సంఘం...! ఇకనుండి మీ సమస్య మా సమస్యగా భావిస్తాం నిస్వార్థ విలేఖరులను గుండెలో గు పెట్టుకుంటాం...!ఎప్పుడు అందుబాటులో ఉంటా.

# పట్టుపురుగుల పెంపకంలో యాజమాన్య పద్ధతులు కీలకం

## -సీనియర్ శాస్త్రవేత్త సీఎం బాబు



చిన్నకోడూర్,మేజర్ న్యూస్: పట్టుపురుగుల పెంపకంలో ఆకు నాణ్యతతో పాటు యాజమాన్య పద్ధతులు ప్రముఖ పాత్ర పోషిస్తాయని మైసూరు పట్టు పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త సీఎం బాబు అన్నారు. శనివారం మండలంలోని చంద్లాపూర్ గ్రామంలో పట్టు సాగులో అవలంబిస్తున్న యాజమాన్య పద్ధతులపై నిర్వహించిన క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమంకు సూర్యాపేట రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు సీఎం బాబు, మహేష్ కుమారులు మాట్లాడుతూ... నాణ్యమైన ఆకు ఉత్పత్తి కోసం నేలలో సేంద్రియ ఎరువులను విరివిగా వాడుకోవాలన్నారు. పట్టు తోటలకు రసాయన ఎరువులను వాడాల్సి వస్తే శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులో మాత్రమే వాడుకోవాలని మోతాదుకు మించి వాడటం వల్ల దుష్పరిణామాలు వస్తాయని సూచించారు. పట్టు సాగులో తాము అలంబిస్తున్న నూతన సాంకేతిక పద్ధతులపై రైతు పెద్దోళ్ల ఐలయ్య రైతులకు వివరించారు.



అనంతరం మల్బరీ ఆకును కోసి కట్టలు కట్టే యంత్ర పరికరం పనితీరును రైతులకు వివరించారు. కార్యక్రమంలో ములుగు ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ రాఘవేందర్, పట్టు పరిశ్రమ అధికారులు రవి ప్రసాద్, ఇంద్రసేనారెడ్డి, వీరకుమార్, పట్టు రైతుల సహకార సంఘం ప్రతినిధులు పెద్దోళ్ల ఐలయ్య, పెద్దోళ్ల నర్సింలు, వెంకట్రాంరెడ్డి, రాగుల రాజు, సంతోష్ కుమార్, నర్సింలు హాజరయ్యారు.

# గ్రూప్-1, 2,3,4 ఫౌండేషన్ కోర్స్ ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఫిబ్రవరి 1,2024 నుండి టి.యస్.బి.సి. స్టడీ సర్కిల్, సంగారెడ్డి నందు నిర్వహించనున్న గ్రూప్-1,2,3,4 ఫౌండేషన్ కోర్స్ ఉచిత కోచింగ్ కార్యక్రమానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.జగదీశ్ శనివారం ఒక ప్రకటనలోతెలిపారు.అర్హులైన మెదక్, సంగారెడ్డి జిల్లాల అభ్యర్థులు ఈనెల 24 లోగాఆన్లైన్లో www.studycircle.cgg.gov.in ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తల్లితండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని, అభ్యర్థుల ఎంపిక విధానం రిజర్వేషన్ మరియు డిగ్రి పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు డిగ్రి సర్టిఫికెట్, కుల, ఆదాయ, ఆధార్ కార్డ్, పాస్పోర్ట్సైజ్ ఫోటోతో ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ఈ నెల 27 నుండి 30 వరకు ఉంటుందని తెలిపారు.నిరుద్యోగులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాలకు 08455-277015 నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్షా

## -డి.అంజయ్య, మండల విద్యాధికారి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఈరోజు సదాశివపేట పట్టణంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో నవోదయ ప్రవేశ పరీక్షా ప్రశాంతంగా ముగిసిందని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే 2024-25 విద్యా సంవత్సరం 6వ తరగతిలో ప్రవేశం పొందడానికి ప్రవేశ పరీక్షా వ్రాస్తారు. పరీక్షా కేంద్రానికి 168 మంది విద్యార్థులను కేటాయించగా 94 విద్యార్థులు హాజరు అయ్యి ప్రవేశ పరీక్ష వ్రాశారు, 74 మంది విద్యార్థులు అనుపస్థితి అయ్యారు, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గా జి.సురేష్, సెంట్రల్ లెవెల్ అబ్ సర్ వర్ గా ఎం.శ్రీనివాస్ 7 మంది ఇన్విజిలేటర్లు పరీక్ష నిర్వహించారు మరియు సిఆర్పి రాజేశ్వర్ పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన కోణం విట్టల్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ ; మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులుగా రెండవసారి నియమితులైన గడ్డం శ్రీనివాస్ ను శనివారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ శాలువాతో సన్మానించారు. మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా రెండవసారి గడ్డం శ్రీనివాస్‌ను నియమించినందుకు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మంగళ కృష్ణ .. నాయకులు సుభాష్ నాయక్ తదితరులు ఉన్నారు.